క్లుప్తంగా

ఘనంగా అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీఅయ్యప్పస్వామి

పులివెందుల టౌన్ : హరిహర పుత్రుడు శ్రీఅయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్నపల్లెరోడ్డులోని చిన్నరంగాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో వెంకటరామిరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి విశేష పూజలు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భజన బృందాలచే భక్తిపాటలతో అలరించారు.

వైభవంగా గ్రామోత్సవం



గ్రామోత్సవంలో కొలువుతీరిన సాయిబాబా

వీరపునాయునిపల్లె : మండలంలోని గోనుమాకులపల్లెలో బుధవారం సాయిబాబా ఉత్సవ విగ్రహమూర్తి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఎన్.పాలగిరి క్రాస్ వద్ద కాశిరెడ్డి నాయన ఆలయ ప్రాంగణంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు కార్యక్రమాలు నిర్వహించారు. బాబా ఉత్సవ మూర్తిని గోనుమాకులపల్లె గ్రామానికి తీసుకెళ్లి గ్రామోత్సవం నిర్వహించారు. మునెయ్య బృందం చెక్కభజనలో అలరించింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 7గంటల నుంచి 8గంటల లోపు సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్త నర్రావుల పుల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పుస్తకావిష్కరణ



కల్యాణ మిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆంధ్ర యూనివర్శిటీ డీన్ చెన్నారెడ్డి రచించిన కల్యాణ మిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మున్ముందు మరెన్నో గ్రంథాలు దేశానికి ఉపయోగపడే విధంగా పుస్తకాలు రచించాలన్నారు. చెన్నారెడ్డి రచించిన పుస్తకాలు అందరిని ఆకట్టుకుంటున్నాయని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన గంగమ్మ ఆలయం ప్రారంభం



ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతకొమ్మదిన్నె : కడప–రాయచోటి ప్రధాన రహదారిలోని మద్దిమడుగు బిడికిలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయాన్ని బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందుకున్నారు. మండల కో కన్వీనర్ కళాయాదవ్, సర్పంచ్ మల్లి భార్గునయాదవ్, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డికి నివాళులర్పించిన అనంతరం సమావేశం జరుగుతుందన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

షోరూం ప్రారంభం

పులివెందుల టౌన్ : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేఎస్ఆర్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంను బుధవారం వైఎస్సార్ సీపీ నేతలు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. పులివెందుల పట్టణంలో ఎలక్ట్రిక్ స్కూటీలు ఉండటం వల్ల ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆశయ సాధనకై పనిచేద్దాం

- గృహ సారథులే స్టార్ కాంపెయిన్లు
- అందరూ సమష్టిగా పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల మండలాల సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ హాజరయ్యారు. అంతకమునుపు ఆయన దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న రాబోయే ఎన్నికలలో 175 నియోజకవర్గాలలో విజయం సాధించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారన్నారు. ఆ టార్గెట్ సాధనే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో సచివాలయ స్థాయిలో ముగ్గురు సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ క్లస్టర్ పరిధిలో ఇద్దరు గృహ సారథులను, మండలానికి సంబంధించి ఒక జేసీఎస్ కన్వీనర్లు నియమించుకోవడం జరిగిందన్నారు. ఈ నియామకాల ద్వారా రాబోయే ఏడాది కాలంలో పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గడిచిన నాలుగేళ్లలో మన ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా చేస్తున్న విష ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వైఎస్సార్ సీపీకి గృహ సారథులే స్టార్ కాంపెయిన్లుగా చెప్పుకోవచ్చునన్నారు. రాబోయే రోజులలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమష్టిగా వైఎస్సార్‌సీపీ విజయానికి పోరాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పార్టీ రూపొందించే కార్యక్రమంలో వీరందరూ పాలు పంచుకోవాలన్నారు. గడిచిన నాలుగేళ్లలో చెప్పిన హామీలు మన జగనన్న ఎలా అమలు చేశారో ప్రజలకు వివరించాలన్నారు. ఎప్పుడైనా నెగిటివ్ అనేది చాలా ఫాస్ట్‌గా వ్యాపిస్తుందన్నారు. చంద్రబాబు, ఎల్లోమీడియా ఇలాంటి పుకార్లను నమ్ముకుని విషప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషప్రచారాన్ని మనందరం కలిసి తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి ధైర్యంగా ప్రజలలోకి వెళ్లేలా పాలన సాగిస్తున్నారన్నారు. శ్రీశైలం నీరు గండికోట వరకు వచ్చాయంటే దివంగత మహానేత వైఎస్సార్ చేసిన కృషే అన్నారు. గండికోట నుంచి పులివెందుల రైతాంగానికి నీరు రావాలంటే ఎత్తిపోతల పథకాలే శరణ్యమన్నారు. ఇది గుర్తించిన వైఎస్సార్ ఆయన హయాంలో గండికోట నుంచి సీబీఆర్‌కు రూ.1300 కోట్లు, అలాగే గండికోట నుంచి పైడిపాలెంకు రూ.700 కోట్లు వ్యయం ఖర్చు చేసి నీరు తెచ్చారన్నారు. గండికోట, పైడిపాలెం ప్రాజెక్టుల ద్వారా జీకేఎల్ఐ, లింగాల బ్రాంచ్ కెనాల్, పులివెందుల బ్రాంచ్ కెనాల్‌లలో నీటి ఎద్దడి లేదంటే అది కృష్ణా నీటిని ఇక్కడికి తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి శాశ్వత నీరు చేకూర్చే విధంగా ఆనాడు మన నాయకుడు వైఎస్సార్ కృషి చేశారన్నారు. అదేవిదంగా జగనన్న వచ్చిన తర్వాత పులివెందులలో మెడికల్ కళాశాల, బస్టాండు, పాఠశాలలు.. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో అనేక మంచి పనులు జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను పూర్తిగా నిర్వీర్యమయ్యాయని.. మళ్లీ జగనన్న వచ్చిన తర్వాత ఆ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేసి ప్రజలకు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగనన్న నిత్యం అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్లకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయండి..

ఈనెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎం.వి.రామచంద్రారెడ్డిల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కన్వీనర్లు, గృహ సారథులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వేముల మండల నాయకులు సాంబశివారెడ్డి, వేల్పుల రామలింగారెడ్డి, మరకా శివకృష్ణారెడ్డి, బయపురెడ్డి, రాజారెడ్డి, లింగాల మండల నాయకులు పి.వి.సుబ్బారెడ్డి, అంబకపల్లె బాబురెడ్డి, సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మనోహర్‌రెడ్డి, సింహాద్రిపురం మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బీఎస్ బ్రహ్మానందరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తొండూరు మండల నాయకులు రవీంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డిలతోపాటు నాలుగు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం (రేపు) ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరి చేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

చెన్నూరు : స్థానిక మండల పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ పఠాన్ ఆలీఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తూర్పు వైపున ఉన్న పట్టభద్రులకు సంబంధించిన 19వ పోలింగ్ కేంద్రాన్ని, అలాగే పడమర వైపు ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన 15వ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. 1100 మంది పట్టభద్రులు, 67 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్ఓలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల చదువే సమాజ పురోగతికి కొలమానం



మాట్లాడుతున్న జిల్లా ఎస్ఎస్ఏ పీఓ ప్రభాకర్‌రెడ్డి

వేంపల్లె : సమాజ అభివృద్ధి, పురోగతికి అమ్మాయిల చదువే ప్రామాణికంగా నిలుస్తోందని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ బి.విజయభారతి ఆధ్వర్యంలో ఫేర్‌వెల్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ చంద్రశేఖరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శ్రీనాథరెడ్డి, ప్రిన్సిపాల్ చందన, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైభవంగా హుస్సేన్ వల్లి ఉరుసు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో వెలసిన శ్రీ హజరత్ హుస్సేన్ వల్లి ఉరుసు, శ్రీనారాయణస్వామి ఆరాధన ఉత్సవాలు రెండవ రోజు బుధవారం దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి పూజలు, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ అవరణలో ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ముందుగా నారాణయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్గాలో ప్రత్యేక పార్థనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఉస్సేన్, కృష్ణారెడ్డి, బ్రహ్మంరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



చక్రాయపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



జమ్మలమడుగులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల రూరల్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, పుష్పనాథరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డిలు బుధవారం మండల పరిధిలోని చంద్రగిరి, కొత్తపల్లె, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వేణుయాదవ్, రఫి, గంగాధరరెడ్డి, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, మునీర్‌బాషా, ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డిలు బుధవారం వేంపల్లె మండలం కత్తలూరు పంచాయతీ పరిధిలోని మిట్టపల్లె, తాటిమాకులపల్లె, బీసీ, ఎస్సీ కాలనీలలో ప్రచారం నిర్వహించారు.

లింగాల : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంబకపల్లె బాబురెడ్డి, కర్ణా రమేష్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సారెడ్డి చంద్రశేఖరరెడ్డిలు బుధవారం మండలంలోని కోమన్నూతల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గంగాధరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, హేమాపతిరెడ్డిలతోపాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

చక్రాయపేట : వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని ఏపీ టూరిజం రాష్ట్ర డైరెక్టర్ బెల్లం ప్రవీణ్‌కుమారెడ్డి కోరారు. బుధవారం ఆయన మండలంలోని చిలేకాంపల్లె, గడ్డంవారిపల్లె గ్రామాల్లో మండల సమన్వయ కర్త ఓబుళరెడ్డితో కలసి ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నేతలు పాల్గొన్నారు,

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : ఈనెల 13వ తేదీన జరిగే పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కోరారు. బుధవారం 9, 10, 11 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలసి ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్సీలుగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డి, ఎం.వి. రామచంద్రారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం వల్ల వేల ఉద్యోగాలు రానున్నాయన్నారు. జమ్మలమడుగు పారిశ్రామికంగా అభివృద్ధి చెందనుందన్నారు. కార్యక్రమంలో ఏపీహెచ్‌డీసీ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పొరెడ్డి మహేశ్వరరెడ్డి, విద్యాశాఖ, మరియు ఇన్‌ఫ్రాస్టక్చర్ చైర్‌పర్సన్ శివమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ శింగరయ్య, రాష్ట్ర కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంత్‌రెడ్డి, హృషికేశవరెడ్డి, వేణుగోపాల్, బి.సి. నాయకుడు బడిగించల చంద్రమౌళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వారికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మైలవరం వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు మైలవరం మండలంలోని పొన్నంపల్లె, రామచంద్రాయపల్లె, ఎం కంబాలదిన్నే గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ చాపాల సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ పార్టీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బాలకొండయ్య, శివగుర్విరెడ్డి, చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అంజనేయరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డిలు బుధవారం 6వ వార్డు సచివాలయ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులైన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం కమలాపురం పట్టణంలోని పలు వార్డుల్లో వారు ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి అభ్యర్థులను ఎంపిక చేశారని, వారిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గెంటెం సుగంధి, అల్లె రాజారెడి, గంగాధర్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, కొండారెడ్డి, నిఖిల్‌రెడ్డి, రెడ్డి కరీం, సుదీర్, ఖాజాహుసేన్, మస్తానయ్య, షావలి, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : వైఎస్సార్‌సీపీ భలపరుస్తున్న అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండలంలోని అంకిరెడ్డిపల్లె, వెల్దుర్తి గ్రామాల్లో మండలానికి చెందిన నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గంగాధర్‌రెడ్డి, ప్రవీణ్, చరణ్‌కుమార్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



పులివెందులలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం



కమలాపురం : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న భారతి పరిశ్రమ సీఎంఓ సాయిరమేష్



ఎర్రగుంట్లలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, పోలీసులు

పులివెందుల టౌన్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పలు కోరారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో మహాలక్ష్మి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు వారు బహుమతులను అందజేశారు. సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, రసూల్, మహిళా మండలి నాయకురాలు హేమలత, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రైడ్స్ చైల్డ్ లైన్ సబ్ సెంటర్ సభ్యులు భవాని తెలిపారు. మండలంలోని నిడివెల్ల గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని.. ప్రపంచంలో మహిళా శక్తికి మించిన శక్తి మరొకటి లేదన్నారు. మనకున్న అవకాశాలను వినియోగించుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ సబ్ సెంటర్ కో ఆర్డినేటర్ జోసఫ్, సబ్ సెంటర్ సభ్యులు. గురుకుల పాఠశాల స్పెషలాఫీసర్, ఆరోగ్య కార్యకర్త, విద్యార్థినులు పాల్గొన్నారు.

వేంపల్లె : సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో కీలకమని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. బుధవారం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారికత కన్వీనర్ నాగలక్ష్మీదేవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జెడ్పీ హైస్కూలులో హెచ్ఎం ఖాజా పర్వీన్ ఐతఆర్ టీచర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో పనిచేస్తున్న షేక్ అయేషా, షైక్ అఫ్రిన్, సీజీవీ సుజాతలను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సిబ్బంది సీజీవీ సుజాతకు సంఘమిత్ర సిరాజుద్దీన్ రూ.5వేల నగదును అందించారు. బెంగుళూరుకు చెందిన విజయ్, భాగ్యలక్ష్మి దంపతులు ఫిజియోథెరఫి మెటీరియల్ కొనుగోలుకు రూ.10వేల నగదును అందించారు. వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐ వెంకటేశ్వర్లు విద్యార్థినులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రఘురాం, తిరుపాల్ నాయక్, ఏఎస్ఐ అన్వర్ బాష, హెడ్‌కానిస్టేబుళ్లు మధుసూదనశర్మ, ఆంజనేయులు, అయ్యవారురెడ్డి, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళలపై చిన్నచూపు తగదు

కమలాపురం : మహిళలు మగవారితో సమానం అని, మహిళల పట్ల చిన్నచూపు తగదని భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎంఓ సాయిరమేష్, చీఫ్ మేనేజర్ భార్గవ్‌రెడ్డి తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నల్లింగాయపల్లె సచివాలయంలో సర్పంచ్ హైమావతి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు భారతి పరిశ్రమ ప్రతినిధులు సాయిరమేష్, భార్గవ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రియాంకరెడ్డి, మహిళలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే క్రాస్ రోడ్డు, పైడిమాను కాలనీ తదితర కాలనీలకు చెందిన 20 మంది పేద మహిళలకు మన ఊరు సేవా సమితి అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు చీరలు పంపిణీ చేశారు.

మహిళలు హక్కులను కాపాడుకోవాలి

జమ్మలమడుగు రూరల్ : మహిళల కోసం రాజ్యాంగం ప్రవేశపెట్టిన హక్కులను కాపాడుకోవాలని జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెన్నాబ్రిడ్జి వద్ద నుంచి పట్టణంలోని పురవీధుల్లో 2కే ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రానిస్తున్నారని, ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మహిళలను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో సీఐలు సదాశివయ్య, వెంకటకొండారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళల కోసం భారత రాజ్యాంగం ప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టిందని జమ్మలమడుగు సివిల్ కోర్టు జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సభా భవనంలో డ్వాక్రా సంఘాల సభ్యులకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రానిస్తున్నారన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పట్టణ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐలు వెంకటక్రిష్ణయ్య, ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

టీటీడీ బోర్డు మాజీ మెంబర్ సత్యనారాయణ మృతి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామానికి చెందిన టీటీడీ బోర్డు మాజీ మెంబర్ చింతకుంట సత్యనారాయణ నాయుడు(77) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, ఉద్యానవన శాఖ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మండల పార్టీ ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డిలు ఆయన మృతదేహం వద్ద సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉన్నారన్నారు.

అవగాహన ర్యాలీ



ఎర్రగుంట్లలో ఎస్‌బీఐ నిర్వహిస్తున్న ర్యాలీ

ఎర్రగుంట్ల : పట్టణంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రెట్లు 7.90 శాతం కల్పిస్తుందని దీన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రవికుమార్, బజార్ బ్రాంచ్ మేనేజర్ శశికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.